సాక్షి
హైదరాబాద్‌, శనివారం, 5, అక్టోబర్‌, 2024

పేదల జీవితాలతో ఆడుకోవద్దు

సీపీఎం మాజీ ఎమ్మెల్సీ సీతారాములు



రామంతాపూర్‌ బఫర్‌ జోన్‌లో పర్యటిస్తున్న సీపీఎం నేతలు

రామంతాపూర్‌ : మూసీ బఫర్‌ జోన్‌లో పైసా పైసా కూడా బెట్టుకుని ఇళ్ల నిర్మాణాలు చేసుకున్న పేద ప్రజల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతూ వారి గృహాలను కూల్చివేస్తామనడం సరికాదని సీపీఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారామయ్య, రాష్ట్ర కార్యదర్శి వీరయ్య అన్నారు. శుక్రవారం రామంతాపూర్‌ మూసీ నది బఫర్‌ జోన్‌లో సీపీఎం కార్యకర్తలు, స్థానిక నేతలతో కలిసి వారు పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న ప్రజలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మూసీ నదిని ప్రక్షాళన చేసి రైతులకు శుద్ధమైన సాగునీరు ప్రజలకు తాగునీరు అందిస్తామనే విషయాన్ని తాము స్వాగతిస్తామన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో వాణిజ్య, పర్యాటక కేంద్రాలను బఫర్‌ జోన్‌లో ఏర్పాటు చేయడానికి పేదల ఇళ్లను కూల్చి వేస్తామనడం దారుణమని, దీనిని సీపీఎం పార్టీ ప్రతిఘటిస్తుందన్నారు. రామంతాపూర్‌ బఫర్‌ జోన్‌లో ఇళ్లను కూల్చి వేయడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వ అధికారులని చూడకుండా ప్రజలు సీపీఎం కార్యకర్తలు తిరగబడతారని వారు హెచ్చరించారు. బఫర్‌ జోన్‌లో ఎటువంటి కూల్చివేత పనులు ప్రారంభిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్‌జిల్లా కార్యదర్శి సత్యం, కార్యవర్గ సభ్యురాలు వినోద, వెంకన్న, వెంకటేశ్వర్లు, భీష్మాచారి, ఊర్మిళ, స్థానిక నేతలు నరసింహారెడ్డి, జాంగీర్‌, నగేష్‌ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్‌: నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయమని ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్‌ డివిజన్‌ పరిధిలోని బాబానగర్‌లో రూ.17 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు మల్లాపూర్‌ కార్పొరేటర్‌ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా త్వరితగిన పనులను పూర్తి చేయాలన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి ఏఈ వేణుగోపాల్‌, స్థానిక నేతలు దయాకర్‌రెడ్డి, పీఆర్‌.ప్రవీణ్‌, పాన్నాల మహేందర్‌,రాజు, ఎండీ. ఉస్మాన్‌, శ్రీశైలం, విగ్నేష్‌, రామాంజి, రహీం, మూర్తి, గౌసు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

మల్లాపూర్‌ డివిజన్‌ పరిధిలోని దుర్గానగర్‌ కాలనీలో జరుగుతున్న సీసీరోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్‌ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు.

9న నల్లజెండాలతో నిరసన ప్రదర్శన

అల్వాల్‌: వర్గీకరణ చేపట్టకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం దారుణమని ఎంఎస్‌ఎఫ్‌ రాష్ట్ర సెక్రటరీ బైరపోగు శివకుమార్‌ మాదిగ అన్నారు. శుక్రవారం అల్వాల్లో ఎమ్మార్పీఎస్‌, ఎంఎస్‌పీ, ఎంఎస్‌ఎఫ్‌ అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన శివకుమార్‌ మాదిగ, జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌ మాదిగ, చిరంజీవి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం మాదిగలను విస్మరించడమే అన్నారు. ఆగష్టు 1న సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా కమిటీల పేరిట కాలయాపన చేస్తూ మాదిగలను వంచిస్తున్నారన్నారు. మాదిగలను డీఎస్సీ ఫలితాలలో విస్మరించినందుకు నిరసనగా అక్టోబర్‌ 9న డీఎస్సీ ఉద్యోగులు నియామకపత్రాలు ఇచ్చేరోజు జిల్లా కేంద్రాల్లో మాదిగలు నల్ల జెండాల ప్రదర్శన చేసి తెలుపుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, శివ, కేశవ్‌, శ్రీను, యాదగిరి, శ్రీను, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

కొత్త చెరువు వద్ద బతుకమ్మ వేడుకలు



అల్వాల్‌: అల్వాల్‌ కొత్త చెరువు వద్ద శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కాలనీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ, కోలాటంలో పాల్గొన్నారు. జీహెచ్‌ఎంసీ అల్వాల్‌ సర్కిల్‌ అధికారులు బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుత్‌ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి నీటి కొలను వద్ద ఏర్పాట్లు చేశారు.

ముమ్మరంగా డిజిటల్‌ ఫ్యామిలీ కార్డ్‌ సర్వే..



భవానీనగర్‌లో వివరాలు సేకరిస్తున్న అధికారులు

మల్లాపూర్‌: రాష్ట్రం ప్రభుత్వం పైలట్‌ ప్రాజెక్టుగా చేపట్టిన డిజిటల్‌ ఫ్యామిలీ కార్డు సర్వేను శుక్రవారం ఉప్పల్‌ నియోజకవర్గ పరిధిలోని కాప్రా సర్కిల్‌, మల్లాపూర్‌ భవానీనగర్‌ కాలనీలో ప్రారంభించారు. కాలనీలో మొత్తం 1031 కుటుంబాలు ఉండగా, మొత్తం 6 బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టారు. మొదటి రోజు దాదాపు 130 కుటుంబాల వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల వివరాలు, ఇంట్లో ఎవరైనా మృతి చెందారా, కొత్త కుటుంబ సభ్యుల వివరాలను ఆధార్‌ కార్డులతో సహా సేకరించారు. ఫ్యామిలీ డిజిటల్‌ కార్డుపై ప్రజలకు అవగాహన కల్పించారు. 8 వరకు సర్వే పూర్తి కానున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్‌ జగన్‌, ఏఎంసీ ఆఫీసర్‌ ఆనంద్‌, షాహినద్‌, వార్డు సూపరింటెండెంట్‌ రాజుగౌడ్‌, సుధా కర్‌, పీవోలు వెంకటేష్‌గౌడ్‌, ఆర్‌పిలు స్వర్ణలత, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

మోడ్రన్‌ హైస్కూల్‌లో బతుకమ్మ సందడి



కోలాటం ఆడుతున్న విద్యార్థులు, టీచర్లు

మల్లాపూర్‌: మల్లాపూర్‌ సూర్యనగర్‌ కాలనీలోని మోడ్రన్‌ హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. విద్యార్థులు కోలాటం, కర్రసాము వివిధ ప్రదర్శనలు ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన 320 సీ డిస్ట్రిక్‌ గవర్నర్‌ లయన్‌ కృష్ణ ప్రసాద్‌, లయన్స్‌ క్లబ్‌ మీర్‌పేట్‌ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్య క్రమంలో పాఠశాల ఫౌండర్‌, చైర్మన్‌ ముత్యంరెడ్డి, కరస్పాండెంట్‌ సచీదేవి, ప్రధానోపాధ్యాయురాళ్లు లక్ష్మీ ప్రసన్న, పీఈటీ నరేందర్‌, నరేష్‌, రాజ్‌ మోహన్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్‌ జూనియర్‌ కళాశాలలో..



ఆల్ఫోర్స్‌లో బతుకమ్మ సంబరాలు

అల్వాల్‌: అల్వాల్‌ హైటెన్షనల్‌ రోడ్డులో ఉన్న ఆల్ఫోర్స్‌ జూనియర్‌ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. కార్యక్రమంలో అల్ఫోర్స్‌ విద్యాసంస్థల అధినేత డాక్టర్‌ నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విజయ వినాయక ఆలయంలో..



మల్కాజిగిరిలో గాయత్రీ దేవిగా..



మారుతీనగర్‌లో అన్నపూర్ణాదేవిగా..



కట్ట మైసమ్మ ఆలయంలో..



ఈస్ట్‌ ఆనంద్‌బాగ్‌లో బాలా త్రిపురసుందరిగా..

ఘనంగా దేవీ శరన్నవరాత్రులు

మల్కాజిగిరి: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా పలు అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఓల్డ్‌ మల్కాజిగిరిలోని మహంకాళీ అమ్మవారిని 1116 చీరెలతో అలంకరించి గాయత్రీ దేవిగా, మారుతీనగర్‌లో పార్వతీ దేవి అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా, ఈస్ట్‌ ఆనంద్‌బాగ్‌లో సరస్వతీ దేవి అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించి అర్చకులు అరుణ్‌శర్మ, లక్ష్మణ్‌శర్మ, రాజశేఖర శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఓల్డ్‌ మల్కాజిగిరిలో గురుబాల భక్త బృందం నిర్వాహకుడు శోభన్‌బాబు ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు.



ఓల్డ్‌ మల్కాజిగిరి గురు బాలభక్త బృందం ఆధ్వర్యంలో ..



కౌకూర్‌ మహంకాళీ దేవాలయం వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

నేడు విద్యుత్‌ సరఫరా ఉండని ప్రాంతాలు

కుషాయిగూడ: చర్లపల్లి సబ్‌స్టేషన్‌–2, పలు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎం. పృథ్వీరాజ్‌ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయినగర్‌ 11 కేవీ ఫీడర్‌ పరిధిలోని రెడ్డికాలనీ, సుభాష్‌నగర్‌, నాగార్జుననగర్‌ కాలనీ రోడ్డు నెంబర్‌లు –4,5,6, సాయినగర్‌, కృష్ణారెడ్డినగర్‌ కాలనీల్లో ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌ ఉండదన్నారు.

రాంరెడ్డినగర్‌ ఫీడర్‌ పరిధిలో..

రామంతాపూర్‌: రామ్‌రెడ్డినగర్‌ ఫీడర్‌ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రామ్‌రెడ్డి నగర్‌, వాసవీ నగర్‌, శ్రీనగర్‌ కాలనీ, బాలకృష్ణనగర్‌, కేసీఆర్‌ నగర్‌, లక్ష్మీ శ్రీకాంత్‌నగర్‌, సాయి కృష్ణా నగర్‌, శ్రీరామ కాలనీ, కామాక్షిపురం తదితర ప్రాంతాల్లో శనివారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సబ్‌స్టేషన్‌ ఏఈ రాములు తెలిపారు.

అల్వాల్‌ పరిధిలో..

అల్వాల్‌: విద్యుత్‌ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని విద్యుత్‌ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు ఆర్పీ నిలయం సబ్‌స్టేషన్‌ పరిధిలోని వెంకటాపురం, లక్ష్మీనగర్‌, ఇందిరానగర్‌, జగన్నాథ టెంపుల్‌, వైష్ణవి మాత టెంపుల్‌ ఫీడర్‌ పరిధిలో.. 11:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బాటియా బేకరీ, వెంకటరావుపేట్‌, రాజ్‌గోపాల్‌నగర్‌, మాధవినగర్‌ ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు. అల్వాల్‌ సబ్‌స్టేషన్‌, 24 గంటల వాటర్‌ట్యాప్‌ ఫీడర్‌ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు దినకర్‌నగర్‌ 1 నుంచి 9, జోషినగర్‌, తిరుమల సిటీ, రామచంద్రయ్య కాలనీ ప్రాంతాల్లో, అదే విధంగా మచ్చబొల్లారం సబ్‌స్టేషన్‌ పరిధిలోని అయ్యప్పనగర్‌ ఫీడర్‌ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు ఎంహెచ్‌ఆర్‌ కాలనీ, ఎరుకల బస్తీ, ధర్మారెడ్డి కాలనీ, లాపం గోడౌన్‌, ఎంఈఎస్‌ కాలనీ, ఆశాజ్యోతినగర్‌, గోపాల్‌ నగర్‌, అదేవిధంగా మధ్యాహ్నం ఒంటి గంట నుండి 1:30 వరకు రాధా సత్సంగ్‌ ఫీడర్‌ పరిధిలో రుక్మిణి ఎన్‌క్లేవ్‌, పెద్ది ధర్మారెడ్డి కాలనీ, సంజీవ్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌, గణేష్‌ ఎన్‌క్లేవ్‌, రామ్‌దేవ్‌ బాబా టెంపుల్‌, లక్ష్మీనగర్‌, అదేవిధంగా ఫాదర్‌ బాలయ్యనగర్‌ ఫీడర్‌ పరిధిలో మ.1:30 నుండి 2 గంటల వరకు ఫాదర్‌ బాలయ్యనగర్‌, భవానీనగర్‌, సిటిజన్‌ కాలనీ, అయ్యప్పనగర్‌, అంబేడ్కర్‌ నగర్‌ ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరాను నిలిపివేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

గౌతమీ నగర్‌ కమిటీని రద్దు చేయాలి

బోడుప్పల్‌: కాలనీ ప్రజలకు, మాజీ కమిటీ ప్రతినిధులకు తెలియకుండా ఏకపక్షంగా వేసిన గౌతమీ నగర్‌ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని రద్దు చేయాలని మాజీ అధ్యక్షుడు బి. దుర్గయ్య అన్నారు. శుక్రవారం బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 2 న పాత కమిటీ అధ్యక్షుడు, కోశాధికారికి, కాలనీ ప్రజలకు తెలియకుండా కొందరు రాజకీయ నాయకులతో కలిసి ఏకపక్షంగా ఎన్నుకున్నారని, దానిని కాలనీ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రస్తుత కమిటీని రద్దు చేసి ప్రజల సమక్షంలో కొత్త కమిటీని ఎన్నుకోవాలని కోరారు.

అభినందనలు



హబ్సిగూడ: రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌ విప్‌గా నియమితులైన పట్నం మహేందర్‌ రెడ్డిని శుక్రవారం హబ్సిగూడకు చెందిన కాంగ్రెస్‌ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్‌, తవిడబోయిన గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్‌ అజయ్‌ యాదవ్‌

బోడుప్పల్‌: నగరపాలక సంస్థ పరిధిలో దశల వారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు బోడుప్పల్‌ మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ అన్నారు. శుక్రవారం ఆయన 14వ డివిజన్‌ పరిధిలోని కమలానగర్‌, రాయల్‌ మెడోస్‌ కాలనీల్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజీ, విద్యుత్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బోడుప్పల్‌ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, 14వ డివిజన్‌ కార్పొరేటర్‌ కుంభం కిరణ్‌కుమార్‌ రెడ్డి, మేడ్చల్‌ కాంగ్రెస్‌ పార్టీ బీ బ్లాక్‌ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్‌ పాల్గొన్నారు.

దసరా ఉత్సవ కమిటీ ఏర్పాటు

రామంతాపూర్‌: రామంతాపూర్‌ప్రధాన రహదారిలో దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించే రావణ దహనం కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించడానికి దసరా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌ బుర్ర రాజేశ్వర్‌, అధ్యక్షులుగా వల్లపు జగన్‌ యాదవ్‌, వైస్‌ చైర్మన్‌గా జగదీష్‌, ముత్తినేని, ప్రధానకార్యదర్శి తాళ్ల బాలకృష్ణగౌడ్‌ కోశాధికారిగా ఇటికాల వెంకటేష్‌తో పాటు ప్రధాన సలహాదారులుగా కార్పొరేటర్లు చేతన హరీష్‌, శ్రీవాణివెంకట్‌రావుతో పాటు శ్రీనివాస్‌చారి తదితరులు నియమితులయ్యారు.

సీఎం రిలీఫ్‌ ఫండ్‌కు మహాబోధి పాఠశాల విరాళం



అల్వాల్‌: వెంకటాపురంలోని మహాబోధి విద్యాలయ విద్యార్థులు, సిబ్బంది సీఎం రిలీఫ్‌ ఫండ్‌కు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్‌ డాక్టర్‌ వెన్నెల గద్దర్‌ మాట్లాడుతూ.. మహాబోధి విద్యాలయకు చెందిన విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తమ వంతు బాధ్యతగా కనీస మొత్తాన్ని సేకరించి రూ.50 వేలు అందించారన్నారు. ఈ విరాళాన్ని ఇటీవల వచ్చిన తుఫాన్లు, వరద బాధితులకు వినియోగించాలని సీఎం రేవంత్‌రెడ్డిని అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్‌ భావాని, రాము, చంద్రిక, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



మేడిపల్లి: మేడిపల్లి వినాయక నగర్‌లోని మాతృ అభయ ఫౌండేషన్‌ అనాథాశ్రమానికి అవోపా బ్యాక్‌మెన్‌ చప్టార్‌ సంస్థ ప్రతినిధులు చేయూత అందించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆశ్రమంలోని చిన్నారులకు దేశభక్తిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులను ఆశ్రమ నిర్వాహకుడు రమేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రమణయ్య, ఉపాధ్యక్షుడు టీఎల్‌వీ రావు,పికే భాల్‌ రాజ్‌ ,కే రామనందం, కేవీఎస్‌ గుప్తా, మధుసూదన్‌రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పారిశుద్ధ్య పనులు



మల్లాపూర్‌: మల్లాపూర్‌ వెంకటరమణ కాలనీలోని విద్యుత్‌ కార్యాలయంలో పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగి అపరిశుభ్రంగా ఉండటంతో చుట్టూ పక్కల ఇళ్లలోకి పాములు వస్తున్నాయని స్థానికులు మాజీ కౌన్సిలర్‌ ఆంనేయులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సొంత నిధులతో విద్యుత్‌ కార్యాలయ ఆవరణలోని పిచ్చి మొక్కలు, గడ్డిని ట్రాక్టర్‌తో తొలగింపజేశారు.

సీఎం రిలీఫ్‌ ఫండ్‌ పేదలకు వరం



మేడిపల్లి: సీఎం రిలీఫ్‌ ఫండ్‌ పేద, మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని పీర్జాదిగూడ మేయర్‌ అమర్‌ సింగ్‌ ,డిప్యూటి మేయర్‌ కుర్ర శివకుమార్‌ గౌడ్‌ అన్నారు. అనారోగ్యానికి గురై ప్రైవేట్‌ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 5వ డివిజన్‌కు చెందిన పలువురికి శుక్రవారం వారు స్థానిక కార్పొరేటర్‌ బొడిగె స్వాతి కృష్ణా గౌడ్‌తో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనారోగ్యం భారిన పడి వైద్య ఖర్చులు భరించే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న వారికి సీఎంఆర్‌ఎఫ్‌ కొండంత భరోసా ఇస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు భీంరెడ్డి నవీన్‌ రెడ్డి, కో ఆప్షన్‌ సభ్యులు చిదుముల జగదీశ్వర్‌ రెడ్డి, నాయకులు బొడిగె కృష్ణ గౌడ్‌,మాసారం మహేష్‌ తదితరులు పాల్గొన్నారు.

భగాయత్‌ బస్తీల అభివృద్ధికి చర్యలు



భగాయత్‌ బస్తీలో పర్యటిస్తున్న జోనల్‌ కమిషనర్‌

రామంతాపూర్‌ : భగాయత్‌ బస్తీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జీహెచ్‌ఎంసీ జోనల్‌ కమిషనర్‌ హేమంత్‌ కేశవ్‌ పాటిల్‌ అన్నారు. శుక్రవారం ఆయన ఉప్పల్‌ సర్కిల్‌ డిప్యూటీ కమిషనర్‌ ఆంజనేయులు, కార్పొరేటర్‌ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి రామంతాపూర్‌ డివిజన్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



మహేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

రామంతాపూర్‌ : శాసన మండలిలో చీఫ్‌ విప్‌గా నియమితులైన పట్నం మహేందర్‌రెడ్డిని శుక్రవారం రామంతాపూర్‌ కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జి తవిడబోయిన గిరిబాబు, సీనియర్‌ కాంగ్రెస్‌ నేతలు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్‌ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీ మెజారిటీతో స్థానాలు సాధించి సత్తా చాటేందుకు కార్యకర్తలు, నేతలు కృషి చేయాలని సూచించారు.

నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా



ఓమర్‌ ఫరూక్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్‌: నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటానని ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌ రాఘవేంద్రనగర్‌ కాలనీకి చెందిన మహ్మద్‌ ఖాజా కుమారుడు మహ్మద్‌ ఓమర్‌ ఫరూక్‌ నీట్‌ ఎంట్రన్స్‌లో స్టేట్‌ 1583 ర్యాంక్‌ సాధించాడు. మెడిసిన్‌ చదివేందుకు అతడికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్‌ నాయకుడు సాయిజెనోఖర్‌ ఖాజా, ఓమర్‌ ఫరూక్‌ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వద్దకు తీసుకువెళ్లాడు. విద్యార్థితో మాట్లాడిన ఎమ్మెల్యే అతడి చదువుకు అయ్యే పూర్తి ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. ఎంబీబీఎస్‌ పూర్తయినా తర్వాత కూడా ఉన్నత విద్యకు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.



మినీ ట్యాంక్‌ బండ్‌కు పూర్వ వైభవం



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్‌ శ్రవణ్‌

మల్కాజిగిరి: సఫిల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్‌ (లేక్‌ పార్కు)కు పూర్వవైభవాన్ని తీసుకొస్తామని మల్కాజిగిరి డివిజన్‌ కార్పొరేటర్‌ శ్రవణ్‌ అన్నారు. శుక్రవారం ఆయన హెచ్‌ఎండీఏ , జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి ట్యాంక్‌ బండ్‌ను పరిశీలించారు. ట్యాంక్‌ బండ్‌పై విద్యుత్‌ దీపాలు పనిచేయడం లేదని వాటికి మరమ్మతులు చేపట్టాలన్నారు. టైల్స్‌ దెబ్బతిన్నాయని, సీవరేజ్‌ డైవర్సన్‌ తో పాటు సుందరీకరణ పనులకు టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో డీఈలు రామారావు, మహేష్‌, ఏఈ నవీన్‌, మధు, తపన్‌ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



ఉప్పల్‌ మినీ శిల్పారామంలో భరత నాట్య ప్రదర్శన

ఉప్పల్‌: బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఉప్పల్‌ మినీ శిల్పారామంలో శుక్రవారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాహితీ అజ్జరపు శిష్యబృందం నిర్వహించిన భరత నాట్య ప్రదర్శన అలరించింది. పుష్పాంజలి, గణపతి కౌతం, మూషిక వాహన, రంజని, చక్కని తల్లికి , హరివరసం, లల్లీ శ్రీ కృష్ణయ్య, అయిగిరి నందిని, ముద్దుగారే యశోద తదితర అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657